కథ

# ప్రవాహం

కె.ప్రవీణరెడ్డి

కరంజాదీవి నుంచి ముంబై బయల్దేరడానికి సిద్ధంగా ఉన్నట్లు సైరన్ మోగుతూంది. ఇంతలో టైట్ జీన్స్, తెల్లని లక్నో కుర్తా వేసుకున్న ఓ అమ్మాయి హడావిడిగా అందులోకి ఎక్కింది. మరుక్షణం కదిలింది లాంచీ. 'హమ్మయ్య' కాస్తలో మిస్సయ్యేది అనుకుంటూ చెమట్లు పట్టిన మొహాన్ని కర్చీఫ్‌తో తుడుచుకుంది. "హాయ్ మృదులా... హలో హూ ఆర్యూ" అంటూ పలకరించారు లాంచీలో ఉన్నవాళ్లు. ఆమె చిరునవ్వుతో అందరికీ ఒకేసారి విష్ చేసింది. "హాయ్ గయ్స్" అంటూ, భుజానికి వేళాడుతున్న హ్యాండ్‌బ్యాగ్ తీసి పక్కన పెట్టి కూర్చుంది.


"హౌ కమ్ యూ ఆర్ హియర్. నీ హాస్పిటల్ని, పేషెంట్లని వదిలి ముంబై బయల్దేరావు, ఎనీథింగ్ అర్జెంట్" అడిగిందో అమ్మాయి.

"న్యూ ఇయర్ పార్టీకి ఔట్‌ఫిట్ కొనాలి"

మృదుల చెప్పింది విన్న ఓ అబ్బాయి "అయితే నువ్వూ మనుషుల్లో పడుతున్నావన్నమాట" ఆశ్చర్యం నటిస్తూ అన్నాడు.

అతని మాటలకు మృదుల సమాధానమేమీ పైకి చెప్పలేదు కానీ మనసులో అనుకుంది. 'ఇట్స్ స్పెషల్ డే ఫర్ మీ. ఆ రోజుకి సరిగ్గా ఏడాది అవుతుంది అర్జున్‌తో పరిచయం మొదలై' అని అనుకుంటూండగానే నునుసిగ్గుతో ఆమె బుగ్గలెర్రబడ్డాయి. తుమ్మెద రెక్కల్లాంటి కనురెప్పలు బరువుగా కిందికి వాలాయి. తన భావాలు ఎవరూ గమనించకుండా ఉండాలని గబగబా మెట్లెక్కి లాంచీ పై అంతస్తుకు చేరింది. డెక్ మధ్య వెళ్లి నిల్చుంది. తలెత్తి ఆకాశం వంక చూస్తూ చేతులు సాచింది. ఆమె మనసు ఎలుగెత్తి అరిచింది. "ఐ యామ్ ఇన్ లవ్... ఐ లవ్ అర్జున్..." అలా అనుకుంటూ చిక్కగా కమ్ముకున్న మేఘాల వంక చూసింది. వాటినుద్దేశించి "నేను చెప్పింది విన్నారుగా, లోకమంతా చాటండి" అన్నదామె మనసు. వాటిల్లో ఓ నల్లటి మేఘం విషయమేమిటో విశదంగా చెప్పమన్నట్లుగా ముందు ముందుకు వచ్చినట్లనిపించిందామెకు. "ఐ లవ్ అర్జున్, అతనూ నన్ను ప్రేమిస్తున్నాడు. త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాం తెలుసా...! నువ్వు కేరళ వైపు వెళితే అక్కడ కొట్టాయంలో ఉన్న మా గురువుగారికీ, స్నేహితులకీ ఈ శుభవార్త చెబుతావు కదూ...!"

ఆ నల్లని మేఘం సరేనన్నట్లుగా పరుగు పరుగున అక్కడ్నించి కదిలినట్లయింది. ఆమె మౌనభాష్యాన్ని అర్థం చేసుకున్నట్లుగా కమ్ముకున్న మబ్బులన్నీ చెదిరి నలుదిక్కులకూ బిరబిరా వెళ్తున్నాయి. అప్పటిదాకా ఉక్కగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా ఆహ్లాదంగా మారింది. సముద్రపు అలల పై నుంచి తేలుతూ వస్తున్న చల్లటి గాలి హాయిగా మేనుకు సోకుతూంటే రైలింగ్‌కు ఆనుకొని కూర్చుంది. ఓసారి పరిసరాల్ని కలియజూసింది. అల్లంత దూరంలో మసగ్గా కనబడుతూంది ముంబై మహానగరం.



మరోవైపు వెస్టన్ నేవల్ కమాండ్ హెడ్‌క్వార్టర్స్ అయిన కరంజాదీవి ఉంది. అక్కడ్నించి సముద్రం మీద ముంబైకి గంట ప్రయాణం. నేవల్ స్టాఫ్, వాళ్ల కుటుంబీకులు ముంబై వెళ్లి రావడానికి సౌకర్యంగా ఈ లాంచీ ఏర్పాటుచేశారు. బొమ్మరిల్లుల్లా కనిపిస్తున్న నేవల్ స్టాఫ్ క్వార్టర్స్ వంక చూస్తూ అనుకుంది మృదుల, తను కరంజీకు వచ్చి

దాదాపు సంవత్సరం అవుతూందని. డాడీ పోయాక ఒంటరిదైన తను మానసికంగా కుంగిపోయింది. డాక్టర్ల సలహా మేరకు కొట్టాయం ఆశ్రమంలో మెడిటేషన్‌కు వెళ్లేది. ధ్యానంతో బాటు యోగాభ్యాసం కూడా చేస్తూంటే తన మనసు కుదుట పడుతూన్నట్లనిపించింది. అప్పట్నించీ తను ఆశ్రమంలోనే ఉండిపోయింది. యోగాలో మెళకువలెన్నో నేర్చుకుంది. తను నేర్చిన విద్యను మరొకరికి నేర్పడంలో ఎంతో సంతోషం తృప్తీ కలిగేవి.

ఆ తరుణంలో డాడీ స్నేహితులొకరు తనని వెతుక్కుంటూ ఆశ్రమానికి వచ్చారు. ఆయన వెస్టర్న్ నేవల్ కమాండింగ్ చీఫ్ అరవింద్‌గారు. డాడీ పోయిన విషయం ఆయనకు ఆలస్యంగా తెలిసిందనీ, కనీసం ఆఖరి చూపుకు నోచుకోలేదనీ ఎంతో నొచ్చుకున్నారు. తానీ ఆశ్రమంలో ఉంటూన్న విషయం వేరే స్నేహితుల ద్వారా తెలిసి వచ్చారు. తనని ఆయనతో రమ్మన్నారు. తనకిక్కడ చాలా బాగుందనీ ఇక్కడే ఉండిపోతాననీ చెప్పింది. కానీ ఆయన వినలేదు. డాడీ చనిపోవడానికి ముందు రాసిన ఉత్తరం చూపారు. ఈమధ్య ఆరోగ్యం బాగుండటం లేదనీ ఏదైనా జరిగితే తన కూతుర్ని చూసుకోవాలనీ రాశారాయన. ఆ ఉత్తరం చదివాక డాడీ మాట తీసివేయలేక అరవింద్‌గారితో కరంజాకు వచ్చేసింది. ఆ దంపతులు తనను కన్నకూతుర్లా చూసుకుంటున్నారు. తనకీ ఐల్యాండ్ కూడా బాగా నచ్చింది. రోజూ సముద్రపు ఒడ్డున ధ్యానం చేసి సూర్యోదయాన్ని వీక్షిస్తూ యోగా చేయడంతో తన దినచర్య మొదలవుతుంది. తాను చేయడమే కాకుండా చాలామందికి నేర్పుతూంది కూడా. అక్కడి హాస్పిటల్లో పేషెంట్లకు స్వచ్ఛందంగా సేవలందిస్తూ మెడిటేషన్, యోగాలతో మానసిక, శారీరక సాంత్వన కలుగుతుందని చెప్పి, ఓపిగ్గా నేర్పుతూంది. కొన్నాళ్లకే ఆ దీవిలో మృదుల అందరికీ తలలో నాలిక అయ్యింది. ఆమెక్కూడా వీళ్లంతా నావాళ్లు నేను ఒంటరిని కాను అనిపించింది. తనవాళ్లను కోల్పోయిన దిగులంతా పోయింది. తనకు కొత్త జీవితాన్ని ప్రసాదించిన అరవింద్ గారి పట్ల అంతులేని కృతజ్ఞత కలిగిందామెకు. అలా ఆమె మనసు గతంలోకి మళ్లుతుంటే లాంచీ గమ్యానికి చేరువవుతూంది.

ఎయిర్‌క్రాఫ్ట్ కారియర్ "విరాట్" పక్క నుంచి వెళ్తూంది లాంచీ. దాని వంక చూసింది మృదుల. దాన్లో ఒకేసారి మూడు విమానాలు దిగే సౌకర్యం ఉంది. ఇక్కడికి వచ్చిన కొత్తల్లో ప్రతీదీ వింతగా విచిత్రంగా చూసేది. ఒకసారి అరవింద్ అంకుల్ అమ్యూనైజేషన్ స్టోర్ చూపించారు. "పూర్వం రాజుల రోజుల్లో వీటినే ఆయుధగారాలనేవారు" అన్నారు నవ్వుతూ. ఇవన్నీ చూసి నాకు తెలియని ప్రపంచం ఎంతో ఉంది అనుకునేది. ఈ దేశాన్ని పరిరక్షించే బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అరవింద్‌గారి పట్ల అంతులేని గౌరవం తనకు. ఆయనకు ఒక్కగానొక్క కూతురు పింకీ. పై చదువులకు విదేశాలకు వెళ్లింది. వెకేషన్‌కి ఇక్కడికి వస్తూంది ఈ ఆవరణలో. ఎంత డిసిప్లిన్‌లో పెంచినా తన కూతురు పెంకిఘటంలా తయారైందనీ తన మాటే సాగాలనే మంకుపట్టు వదలదనీ, ఆంటీ వాపోతుంటారు. ఆ అమ్మాయిది దాదాపు తన వయసే. ఫోటోలో చూసింది. చాలా అందంగా ఉంది పింకీ అనుకుంటూ నిర్మలంగా ఉన్న ఆకాశంలో అక్కడక్కడా ఉన్న మబ్బుతునకల వంకా, అలజడిగా ఉన్న సముద్రం రేపుతున్న అలల



వంకా చూస్తూండిపోయింది కాసేపు. ఆమె కళ్లముందు అర్జున్ రూపం కదలాడింది. నిన్ను ప్రేమిస్తున్నానని అర్జున్ తనతో చెప్పిన క్షణం నుంచీ ఈ లోకం అత్యంత సుందరంగా గోచరిస్తూంది. ఈరోజు షాపింగ్‌కు తనతోబాటు ముంబై వస్తానన్నాడు. కానీ చివరి నిమిషంలో ఏదో ముఖ్యమైన పని తగిలి రాలేకపోయాడు. న్యూ ఇయర్ పార్టీకి అతనిక్కూడా మంచి డ్రెస్ కొనాలి. లేత నీలం రంగు షర్ట్ అర్జున్‌కి బాగా సూటవుతుంది. అతనికిష్టమైన పాలమీగడ రంగు డ్రెస్ తను కొనుక్కోవాలి. ఆ పార్టీలో తమ జంట మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా కనిపించాలి. గుప్పెడంత మనసులో ఇమిడిన అంతులేని ప్రేమకు ఉప్పెనంత ఊహని జోడించి స్వప్నలోకంలో విహరిస్తూంది ఆమె.

☆ ☆ ☆

అమ్మ అందించిన కాఫీ సిప్ చేస్తూ ల్యాప్‌టాప్‌లో న్యూస్ చూస్తున్నాడు అర్జున్.

"పంచదార సరిపోయిందా" అడిగారావిడ.

"ఊ" తల ఊపాడు.

"నువ్వు మృదులను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నానని చెప్పినప్పట్నించీ సంతోషంతో నా కాళ్లూ చేతులూ ఆడ్డం లేదురా, అసలు పెళ్లి మాటెత్తుతే చిరాకు పడేవాడివి. అలాంటిది నీ అంతటగానే మృదుల నచ్చిందని చెబితే నమ్మలేకపోయాను. అంత మంచి అమ్మాయి కోడలిగా రావడం నా అదృష్టం... అవునూ, ఇంతకీ ఈ విషయం అరవింద్‌గారికి తెలుసా...?"

"ఉహూ... రాబోయే న్యూ ఇయర్ పార్టీ రోజు ఆయనతోనే చెప్పాలనుకొంటున్నాను మమ్మీ" అన్నాడు. ఇంతలో ఫోన్ రింగయ్యింది. తీశాడు. అవతలి కంఠం వింటూనే అలర్ట్ అయ్యాడు "సర్" వినయంగా అన్నాడు.

"పింకీ వచ్చిందిగా అర్జున్, ఆ సందర్భంగా మా ఇంట్లో ఈరోజు చిన్న విందు ఏర్పాటుచేశాను. జాయిన్ అజ్ ఫర్ డిన్నర్, మీ అమ్మగార్ని కూడా తీసుకురా, ఫోన్ ఇవ్వు ఆవిడకు నేను చెబుతాను."

"పర్లేదు సర్, నేనూ మమ్మీ తప్పకుండా వస్తాము" అన్నాడు.

అరవింద్‌గారితో ఫోన్ మాట్లాడిన కమాండర్ అర్జున్, యూనిఫాం తొడుక్కుని షోల్డర్ ఫ్లాప్స్ సర్దుకున్నాడు. నిలువుటద్దం ముందు నిల్చొని తల దువ్వుకుంటున్నాడు. బాగా పొడగరి అవడంతో పూర్తి ప్రతిబింబం చూసుకోవడానికి తల కాస్త వంచాల్సివస్తూంది. చురుకైన కళ్లు, కోటేరేసిన ముక్కు, ఎత్తుకు తగిన లావుతో శ్రద్ధగా చెక్కిన శిల్పంలా ఉన్నాడు. కురుచగా కత్తిరించిన క్రాఫ్ అతనికి ప్రత్యేక ఆకర్షణని ఆపాదిస్తుంది. తనని తాను చూసుకుంటూన్న అర్జున్‌కి తన ప్రతిబింబం పక్కన మృదుల రూపం మెదిలింది. ఏడాది క్రితం మొట్టమొదటిసారిగా ఆమెను ఉదయ సంధ్యలో సముద్రపు ఒడ్డున కొండ రాయిపై ధ్యానముద్రలో చూశాడు. ఉదయిస్తూన్న సూర్యునికి పోటీగా తేజస్సు లొలికిస్తూన్న మరో కాంతిపుంజం దర్శనమిచ్చింది. అందాకా తెల్లకాగితంలా ఉన్న తన హృదయంలో ఆ బింబం గాఢముద్ర వేసుకుంది. ఈ ఇలాకాలో

## సదా ఆశ!

ఈమధ్య సదాకి ఒక్క హిట్టూ లేదు. అలాగే సినిమాల నంబర్ కూడా తగ్గిపోయింది. అందుకనే అటు బాలీవుడ్ వైపు దృష్టి మరల్చి చాన్సుల కోసం తెగ ట్రయ్ చేసేస్తోంది. అదలా వుంటే తెలుగులో తాజాగా ఆమె నటిస్తున్న 'అ ఆ ఇ ఈ' సినిమా మీద ఎన్నో ఆశలు పెట్టుకుందిట. ఎందుకంటే తను ఇప్పటిదాకా చెయ్యని విధంగా కామెడీ పాత్ర చేస్తోంది సినిమాలో. ఈ సినిమా తన కెరీర్‌ని తప్పకుండా మలుపు తిప్పుతుందని బోల్డు ఆశతో వున్న సదాకి ఎంత వరకూ మంచి జరుగుతుందో చూడాలి మరి!

కొత్తమ్మాయి ఎవరో...? అనుకున్నాడు కుతూహలంగా. తానిక్కడికి ట్రాన్స్‌ఫర్ అయివచ్చి అప్పటికి ఆరునెలలవుతూంది.

మరో రోజు తనింట్లో ప్రత్యక్షమైంది ఈ సూరీడు. ఆరోజు ఎప్పటి కంటే ఆలస్యంగా బయల్దేరాడు తను డ్యూటీకి. అమ్మకు యోగాసనాలు నేర్పుతూ కనిపించింది. కొన్నాళ్ల తరువాత తాను ఫుట్‌బాల్ ఆటలో గాయపడి హాస్పిటల్‌కు వెళ్లాడు. ఎముక డిస్‌లొకేట్ అయ్యిందనీ, కనీసం మూడువారాల పాటు హాస్పిటల్‌లో ఉండాలనీ చెప్పారు డాక్టర్లు. అక్కడ పేషెంట్లకు స్వచ్ఛందంగా సేవలందిస్తూన్న ఆమె కనిపించింది. ముచ్చటగా మూడోసారి కలిగిన మృదుల దర్శనం ప్రేమకు అంకురార్పణ చేసి మూడుముళ్ల బంధానికి దారి తీసింది. ఆమెకు గార్డియన్ అయిన వెస్టర్న్ నేవల్ కమాండర్ చీఫ్ అరవింద్‌గారికి తమ ప్రేమ విషయం తెలపాలి. ఆయనకు తనంటే ఎంతో అభిమానం. తప్పకుండా ఒప్పుకుంటారని నమ్మకం ఉంది తనకు. ఆయన చేతుల మీదుగా తమ పెళ్లి వైభవంగా జరిగిపోతుంది.

"అర్జున్ టిఫిన్ చల్లారిపోతూంది. త్వరగా తిందువుగానీ రా..." తల్లి మాటలతో ఊహల పల్లకికి వీడ్కోలు పలికి డైనింగ్ టేబుల్ వైపు నడిచాడు.

☆ ☆ ☆

ఆహ్లాదకరమైన ఆ సాయంకాలం అరవింద్ గారింట్లో సందడిగా ఉంది. ఇంటి బ్యాక్‌యార్డ్‌లో విందుకేర్పాట్లు చేశారు. గెస్ట్‌లంతా వచ్చేవారు. కొందరు బృందాలుగా నిల్చునీ, మరికొందరు టేబుళ్ల చుట్టూ వేసిన కుర్చీలో కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు. యూనిఫాం వేసుకునే బేరర్స్ డ్రింక్స్ సర్వ్ చేస్తున్నారు. దూరం నుంచి అలల హోరును మోసుకొస్తున్న సముద్రపు గాలి మేఘాల్ని సోకుతూంటే మరోవైపు హేమంతం జివ్వుమన్పిస్తూంది. చలి కాచుకోవటానికి అక్కడక్కడా బొగ్గులతో ఉంచిన కుంపట్ల చుట్టూ చేరుతున్నారు కొందరు. మరికొందరు విస్కీ గొంతులోకి దింపుతూ ఒంటికి వెచ్చదనాన్ని ఆపాదిస్తున్నారు. చుక్కల్లో చంద్రునిలా వెలిగిపోతూన్న ఓ అమ్మాయి అందర్నీ కలుపుగోలుగా పలుకరిస్తూ అంతా తానై తిరుగుతూంది. ఆమె ఎటు కదిల్తే అటు మెరుపు మెరిసినట్లుగా ఉంది. కుర్రకారు చూపులన్నీ ఆ మెరుపు తీగపైనే నిలిచాయి. మధువు నింపిన క్రిస్టల్ గ్లాసుల్లా తళుక్కుమంటూన్న ఆమె తేనెరంగు కళ్లు, వాళ్లు పట్టించిన విస్కీ కంటే కైపెక్కించేలా ఉన్నాయి. ఆ విషయం నాకూ తెలుసన్నట్లుగా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో వెలిగిపోతూంది ఆమె ముఖం. ఇంతలో అక్కడికి వచ్చిన అర్జున్‌కి ఆ అమ్మాయిని తన కూతురు పింకీకి పరిచయం చేశాడు అరవింద్‌గారు. లేత గులాబీ వర్ణంలో నునుపుదేలి ఉంది ఆమె చర్మం. వదులుకున్న ఒత్తయిన జుట్టుతో విరిసిన రోజాలా ఉన్న ఆమెను చూసి "వావ్ వాట్ బ్యూటీ" అనుకున్నాడు.

గాలికి నుదుటిని కప్పేస్తూన్న ముంగురులను ఓ చేత్తో సర్దుకుంటూ మరో చేయి ముందుకు చాచింది షేక్ హ్యాండ్ కోసం. ఆమెను తాకిన తెమ్మెర పరిమళాన్ని మోసుకెళ్తూ అర్జున్ ముక్కుపుటాలకు సోకింది. సున్నితంగా షేక్ చేసి వదిలిన అర్జున్ వంక నిశితంగా చూస్తూ హ్యాండ్‌సమ్ గయ్ అనుకుంది. తన పక్కనున్న జంటని అర్జున్‌కి పరిచయం చేసింది. "వీళ్లు నా ఫ్రెండ్స్. అమెరికాలో నాతో బాటు చదువుతున్నారు. ఇక్కడి వింతలూ, విశేషాలూ చూడాలని ఉబలాట పడుతున్నారు" అన్నది.

"టైమ్ చాలా తక్కువగా ఉంది. చూడాల్సిన ప్లేసెస్ అన్నీ కవరయ్యేలా మంచి ట్రిప్ నువ్వే అరేంజ్ చేయాలి" అన్నారు అరవింద్‌గారు.

ఇంతలో విందు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న మృదుల ట్రేలో స్టాటర్స్ పట్టించుకు వచ్చింది అక్కడికి. డ్రింక్‌తో పాటు వాళ్లు బేక్‌డ్ ఫిష్ తింటూ "ఈ ఐటమ్ చాలా బాగుంది" అన్నారు. అప్పటికప్పుడు చెఫ్‌ని పిలిపించి రెసిపీ అడిగి తెలుసుకున్నారు. కాసేపట్లోనే అర్జున్ ట్రిప్ ప్రోగ్రాం ఎలా ఉండాలో ఆలోచించాడు. దాన్ని పింకీ వాళ్లకు వివరిస్తున్నాడు. "రేపు ఉదయాన్నే బయల్దేరి ముంబైకి దగ్గర్లో ఉన్న ఎలిఫెంటాకేవ్స్ చూద్దాం. సహజంగా ఏర్పడ్డ అతి పురాతనమైన గుహలు అవి. ఎల్లుండి ముంబైలో సైట్‌సీయింగూ, షాపింగ్‌కీ సరిపోతుంది. ఆ మరునాడు అజంతా ఎల్లోరా వెళ్దాం. అక్కడి విశేషాలన్నీ చూడ్డానికి రెండ్రోజులు పడుతుంది. తిరుగు ప్రయాణంలో ఔరంగాబాద్, దౌలతాబాద్‌ల్లో ఉన్న కట్టడాలు, షిరిడీలో సాయిబాబా ఆలయం, నాందేడ్‌లో గురుద్వారా ఇవన్నీ చూడ్డానికి మరో రెండ్రోజులు సరిపోతాయి. తిరిగి వచ్చాక ఓ రోజంతా ఇక్కడి విశేషాలు చూద్దాం" అన్నాడు.

"కరంజాలో రోజంతా చూడ్డానికి అంతగా ఏముంటాయి" అడిగారు పింకీ స్నేహితులు.

"సబ్ మెరైన్ చూడ్డానికే నాలుగైదు గంటలు పడుతుంది. ఏర్‌క్రాఫ్ట్ విక్రాంతాను మ్యూజియంగా మలిచారు.



## షమిత కొత్త ఫ్రెండ్

చేతిలో సినిమాలు లేకపోయినా షమితా శెట్టి మాత్రం తెగ వార్తల్లోకి వచ్చేసిందీమధ్య. సౌతాఫ్రికాలో జరిగిన ఐపిఎల్ టోర్నమెంట్ సందర్భంగా ఆస్ట్రేలియన్ క్రికెటర్ షేన్ వార్న్-షమితలు చెట్టాపట్టాలేసుకుని వూరంతా తెగ తిరిగారని సినీజనాలంతా కోడైకూస్తున్నారు. తన అక్క శిల్పాశెట్టి కో-ఓనర్‌గా వున్న రాజస్తాన్ రాయల్స్ టీమ్‌కి కెప్టెన్ అయిన వార్న్‌తో షమిత దోస్తీ చేయడం సహజమే అయినా ఇద్దరూ నలుగురి దృష్టిలోకి వచ్చేలా షికార్లు చేయడం మాత్రం రకరకాల ఊహాగానాలకి దారితీస్తుంది మరి. అయితే ఈ విషయంలో షమిత ఫాస్ట్‌గానే వుందిలెండి. అసలు తమ మధ్య ఎలాంటి 'ఇది' లేదనీ, కేవలం ఫ్రెండ్షిప్పేనని తేల్చిచెప్పింది తాజాగా.

అదీ ఆసక్తికరంగానే ఉంటుంది" అన్నాడు. అర్జున్ ఫిక్స్ చేసిన ప్రోగ్రాం అందరికీ నచ్చింది.

మృదుల అతిథులకు అన్నీ అందుతున్నాయో లేదో చూసుకుంటూనే వీళ్లని గమనిస్తూంది. అందరూ నవ్వుతూ తుళ్లుతూ ఉన్నారు. పింకీ పక్కనే ఉన్న అర్జున్ ఆమెతో ఏదో చెబుతున్నాడు. ఆసక్తికరమైన విషయమేదో వింటూన్నట్లుగా అతని వంకే చూస్తుందామె... ఉన్నట్లుండి మృదులకు అంతమంది మధ్యలో కూడా తాను ఒంటరిననే భావం కలిగిందెందుకనో...? పార్టీ ముగిసేసరికి బాగా ఆలస్యమైంది.

☆ ☆ ☆

వారం రోజులు గిర్రున తిరిగాయి. సందర్శనీయమైనవన్నీ చూసేశారు. పింకీ విదేశీ స్నేహితులు అజంతాలో మరో రోజు గడపాలనుకున్నారు. మూడువేల సంవత్సరాల క్రితం ప్రకృతి సహజమైన వర్ణాలతో అత్యద్భుతంగా చిత్రించిన ఆ కళానైపుణ్యాన్ని ప్రపంచ వింతలా చూశారు. ప్రస్తుతం చీకటిగా ఉన్నాయి ఆ గుహలు. ఆ రోజుల్లో అక్కడి కొండల నుంచి జలపాతాలు జాలువారేవట. వాటిపై ప్రసరించే సూర్యకిరణాల కాంతి పరావర్తనం చెందినప్పుడు ఆ గుహలు వెలుగుతో నిండేవి. ఆ సమయంలో వాటిని చిత్రించేవారనే విషయం తెలుసుకొని మరీ ఆశ్చర్యపోయారు. ఎల్లోరా శిల్పాలొలికిస్తూన్న సజీవ భావాల్ని కని ఆ శిల్పకళా చాతుర్యానికి అబ్బురపడ్డారు. ఆ వింతలూ, విశేషాలన్నీ ఆసక్తికరంగా వివరిస్తూ చూపాడు అర్జున్. అర్థం కాని విషయాల్ని సహనంతో ఒకటికి రెండుసార్లు చెప్పాడు. మళ్లీ ఓసారి చూడాలని కోరితే విసుక్కోకుండా తీసుకెళ్లాడు. వాళ్లు తిరగడంలో అలసిపోతే సేదదీరే ఏర్పాట్లు చకచకా చేసేవాడు. పింకీకి అర్జున్ బాగా నచ్చాడు.

ట్రిప్ ముగించుకొని కరంజా తిరిగి వచ్చాక సబ్‌మెరైన్ చూపాడు. అందులో రెండు గంటలు గడిపారు. సబ్‌మెరైన్ ఉపరితలం పైనున్న ఫ్లష్‌డోర్‌లోకి డెక్ మీంచి మెటల్ నిచ్చెన వేసి ఉంది. అది దిగి లోపలకి చేరుకున్నారు. ఒక మనిషి అతికష్టంగా దూరి వెళ్లేంత చిన్న ఫ్లష్ డోర్‌లోంచి వెళ్తూ అన్ని కాబిన్‌లూ చూశారు. ఏ క్షణంలో యుద్ధం మొదలైనా బయల్దేరేందుకు సిద్ధంగా ఉంటాయి ఆ సబ్‌మెరైన్‌లు. బెర్త్‌ల్లాంటి మంచాలూ, చిన్న టాయిలెట్లూ, ఫోల్డబుల్ డైనింగ్ టేబుల్సూ, ఫుడ్ ఎక్కువకాలం నిల్వ ఉండే కోల్డ్ స్టోరేజీలూ... ఇలా అన్నీ చూపుతున్నాడు అర్జున్. అంతా తిరిగి చూస్తున్నారు పింకీవాళ్లూ, అందరూ అర్జున్ చెప్పేది శ్రద్ధగా వింటూంటే పింకీ మాత్రం అతన్ని చూస్తుండిపోయింది. తాను పుట్టిపెరిగిందీ నేపథ్యంలోనే. చాలాసార్లు ఇవన్నీ చూసింది. కానీ ఎందుకనో ఈసారి కొత్తగా కనబడుతున్నాయి అనుకుందామె.

☆ ☆ ☆

క్షణమొక యుగంలా గడుస్తూంది మృదులకు. అర్జున్ని చూడక, మాట్లాడక వారం అవుతూంది. అతను పింకీ వాళ్లతో ట్రిప్‌లో ఉన్నాడు. కనీసం తనకు ఫోన్ కూడా చేయడం లేదు. ఈ రోజుకి ముగిసింది వాళ్ల విహారయాత్ర. ఇందాకే పింకీవాళ్లు ఇల్లు చేరారు. అర్జునే వాళ్లను ఇంటివరకూ డ్రాప్ చేశాడులా ఉంది. అంకుల్ డోర్ తీస్తే లోపలకి వచ్చిన పింకీ బృందం "బై అర్జున్ గుడ్‌నైట్" అని వీడ్కోలు పలకడం వినిపించింది. బయట జీపు వెళ్లిపోయినట్లుగా శబ్దం అవడంతో తన గది బయటకు రాబోయిన మృదుల వెనక్కి తిరిగి మంచంపై కూర్చుంది నిస్పృహగా... 'అదేంటీ ఈ ఇంట్లో నేనుంటాననే విషయమే మర్చిపోయినట్లు ప్రవర్తిస్తున్నాడు. కనీసం నన్ను చూడాలనిపించలేదా...?' ఉక్రోషం వచ్చింది. 'నేనింతగా అర్జున్ని మిస్సవుతూంటే తను మాత్రం హాయిగా తిరుగుతున్నాడు. ఏం మనిషి?' ఇలా ఆలోచనల్తో కొట్టుమిట్టాడుతూన్న మృదులకి హాల్లోంచి పింకీవాళ్ల కబుర్లు వినబడుతున్నాయి. "రియల్లీ వి ఎంజాయిడ్ అవర్ హాలీడేస్ డాడ్... ఓ రకంగా అర్జున్ వల్లే మా ట్రిప్ ఇంత సరదాగా జరిగింది" అన్నది పింకీ.

"యస్ అంకుల్ వాట్ పింకీ సేస్ దటీస్ రైట్" అంటున్నారు ఆమె స్నేహితులు. వాళ్ల మాటలు విన్న మృదుల అనుకుంటూంది.

నిజానికి పింకీ తన్నూ రమ్మంది. కానీ గాంగ్రీన్‌తో కుళ్లిన పాదం తొలగించిన ఓ పేషెంట్‌ను ట్రీట్ చేసేందుకు డాక్టర్ తన సహాయం కోరాడు. మానసికంగా బాగా కుంగిపోయిన ఆ పేషెంట్‌కు కౌన్సిలింగ్‌తో బాటు మెడిటేషన్ చేయించాలన్న బాధ్యతను తీసుకుంది. ట్రీట్‌మెంట్ మధ్యలో ఆపి రాలేనని చెప్పింది. పింకీ స్నేహితులు కూడా తనని రమ్మని ఎంతగానో అడిగారు. అర్జున్ మాత్రం తనని మాటవరసకైనా అడగలేదు. అడిగినా తన బాధ్యత మరిచి వెళ్లుండేది కాదు. కానీ అతనడిగి ఉంటే బాగుండేదనిపించింది. అర్జున్ తన పట్ల ఇంత నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నాడెందుకు? ఆమె కళ్లల్లో నీళ్లు చిప్పిల్లాయి.

"మృదుల అప్పుడే నిద్రపోయిందా డాడీ" అడుగుతూన్న పింకీ గది వైపు వస్తున్నట్లుగా అడుగుల శబ్దం విన్పించటంతో మృదుల టక్కున మంచంపై ఒరిగింది. కన్నీళ్లు కన్పించకుండా దిండులోకి తల దూర్చింది.

"గదిలోకి వెళ్లి చాలాసేపయింది. బహుశా పడుకుందేమో" అన్నారాయన. పింకీ వెనక్కి వెళ్లిపోతున్నట్లుగా హైహీల్స్ శబ్దం అయ్యింది.

"హమ్మయ్య" ఊపిరి పీల్చుకుంది మృదుల.



## కంగనా పెళ్లి?

'రాజ్' సినిమా జంట కంగనా రనౌత్-అధ్యయన్ సుమన్‌ల ప్రేమాయణం కొంత కాలంగా బాలీవుడ్‌లో వినిపిస్తూనే వుంది. తన కన్నా దాదాపు నాలుగేళ్లు పెద్దది, తారగా కూడా సీనియర్ అయిన కంగనకి అధ్యయన్ దగ్గర కావడం సినీజనాల్ని విస్తుపోయేలా చేసింది. అయితే తన కొడుకు ఇలాంటి దారిలో వెళ్లడం తనకి పర్సనల్‌గా నచ్చకపోయినా ఎదిగిన వాళ్ల అభిప్రాయాల్ని కూడా గౌరవించాలనే వుద్దేశంతో (ఓ రకంగా నిస్సహాయ స్థితిలోనే) శేఖర్ సుమన్ కూడా అడ్డు చెప్పడం లేదట. త్వరలోనే వీళ్ల పెళ్లి జరిగే సూచనలు కనిపిస్తున్నాయి అనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయిప్పుడు. కంగనా రనౌత్ 'ఏక్ నిరంజన్' సినిమా ద్వారా టాలీవుడ్‌కి కూడా వస్తోంది.

కాసేపట్లో అందరూ నిద్రపోయినట్లుగా ఇల్లంతా నిశ్శబ్దం అలుముకుంది. మృదుల మనసులో మాత్రం ఆలోచనల సుడులు సవ్వడి చేస్తూనే ఉన్నాయి. రేపు రాత్రి పింకీ వాళ్లు వెళ్లిపోతున్నారు. రాబోయే న్యూ ఇయర్ పార్టీని వాళ్లు న్యూయార్క్ టైమ్ స్క్వేర్‌లో జరుపుకోవాలనుకుంటున్నారు. ఇరవై నాలుగ్గంటల్లో పింకీ వెళ్లిపోతోంది. నాకూ అర్జున్‌కీ మధ్య ఈ ఎడబాటు మరో రోజు అంతే" అనుకుంటున్న మృదుల విచక్షణ మేల్కొంది. ఛ ఛ... తనిలా ఆలోచిస్తూందేమిటి... పింకీ ఇక్కడ్నించి వెళ్లిపోతే బాగుండునని కోరుకుంటుందా తన మనసు. ఇది పింకీ ఇల్లు. ఆమె ఇష్టం వచ్చినన్నాళ్లు ఇక్కడే ఉంటుంది. ఈ ఇంట్లో ఆశ్రయం పొందుతున్న నాకు ఆమె త్వరగా వెళ్లిపోవాలనుకునే హక్కు లేదు. ఛ... తనంత నీచంగా ఎలా ఆలోచించగలిగింది. అర్జున్ నన్ను నిజంగా ప్రేమిస్తే పింకీకి దగ్గరయ్యే సమస్యే ఉండదు కదా! అయినా పింకీ అర్జున్ని ఇష్టపడుతుందేమోనన్న అపోహ తనలో ఎందుకు కలిగింది? ఛ... తన మనసింత సంకుచితమైందెందుకు? అనుకుంది. కల్మషమైన ఆలోచలను పారద్రోలుతూ నిద్రనాహ్వానించే ప్రయత్నం చేస్తుందామె.

☆ ☆ ☆

కునుకైనా పట్టని పింకీ మంచంపై అటు ఇటూ దొర్లుతుంది. కళ్లు మూసినా తెరిచినా అర్జున్ రూపమే మెదులుతుంది. ఆమె మనసు అదే పనిగా అతన్నే పలవరిస్తూంది. తను రేపు వెళ్లాలి. కానీ మరికొన్నాళ్లిక్కడే ఉండిపోవాలనిపిస్తుంది. తిరుగు ప్రయాణంలో న్యూయార్క్‌లో రెండ్రోజులు ఆగి వెళ్లాలనుకున్నారు. అక్కడి టైమ్ స్క్వేర్‌లో న్యూ ఇయర్ గ్రాండ్‌గా జరుపుకోవడం కంటే ఇక్కడ అర్జున్ సమక్షంలో కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించడం తనకెక్కువ సంతోషాన్ని కలిగిస్తుందేమో...! దేశవిదేశాలు తిరిగింది. ఎంతోమంది అబ్బాయిల్ని చూసింది. తనతోబాటు చదువుకున్నవాళ్లలో, నెట్ చాటింగ్‌లో, ఫేస్ బుక్‌లో తనకెంతోమంది స్నేహితులైనారు. కానీ అందర్లోకీ అర్జున్ ప్రత్యేకంగా అనిపించాడు. మనసుకు దగ్గరగా వచ్చాడు అనుకుంటున్న పింకీకి ట్రిప్‌లోని సంఘటనలు కళ్లముందు మెదులుతున్నాయి. ఎల్లోరా గుహల్లో విశేషాలు చూస్తూ తిరిగి తిరిగీ బాగా అలిసిపోయింది తను. దాహంతో నాలిక పిడచగట్టుకుపోయింది. చలి ప్రదేశాల్నించి వచ్చిన తామంతా మిట్టమధ్యాహ్నం వేళ ఆ ఎండకు తాళలేకపోతున్నారు. తను వెంట తెచ్చుకున్న నీళ్లు అయిపోయాయి. పరిస్థితి గమనించి ఓ గుహలో వారగా ఉన్న అరుగుపై విశ్రాంతిగా కూర్చోమని చెప్పి పరుగున బయటికి వెళ్లాడు. క్షణాల్లో కొబ్బరిబోండాలతో ప్రత్యక్షమైనాడు. దాదాపు పదీ పన్నెండు గుహలను దాటుకొని వెళ్లి ముఖద్వారం దగ్గర అమ్ముతున్న ఆ బోండాలతో దాహం తీర్చాడు. ఆ నిమిషంలో పోయే ప్రాణం లేచొచ్చినట్లయ్యింది. కాసేపు సేదదీరి బయల్దేరారు. అర్జున్ తమనెంత కనిపెట్టుకుని ఉన్నాడంటే అలసటతో "ఇక నడవలేం" అనుకున్న సమయంలో ఉత్సాహం కలిగేలా కబుర్లు చెప్పి ముందుకు నడిపించాడు... ఎత్తైన గుహల్లోకి ఎక్కలేక ఇబ్బంది పడుతూంటే చేయందించడం, అర్థంకాని విషయాల్ని ఒకటికి రెండుసార్లు విశదీకరించడం... ఆ సమయంలో అతని మాట తీరూ, హావభావాలూ తన మనసుకు హత్తుకున్నాయి. ఎన్నేళ్లయినా ఆ జ్ఞాపకాలు చిరస్మరణీయాలే. అతనిలోని సహనం, ఆలోచనలో సమయస్ఫూర్తి, ఆచరణలో చురుకుదనం, విషయం వివరించడంలో స్పష్టత, అన్నిట్లో అతనికున్న పరిజ్ఞానం ఇవన్నీ ఎంతో నచ్చాయామెకు. ఆ నిశ్శబ్ద నీరవంలో జగమంతా సుషుప్తిలోకి జారుకుంటూంటే ఆమె మనసు మెచ్చిన మనిషితో స్వాప్నిక జగత్తులో విహరిస్తుంది.



☆ ☆ ☆

ఉదయభానుని కిరణాల నులివెచ్చని స్పర్శ సోకి ఒంటిని ఆవరించి ఉన్న చలిని దూరం చేస్తూంటే అరవింద్ దంపతులు ఇంటి బ్యాక్ యార్డ్‌లో కూర్చొని ఉన్నారు. పక్షుల కిలకిలరావాల సమ్మేళనం ఓ మంచి సంగీత దర్శకుడు బాణీ కూర్చిన రాగంలా వినిపిస్తూంది. ప్రశాంతంగా ఉన్న సముద్రపు చిరు అలల సవ్వడి ఆ రాగానికి మృదంగతాళం వేస్తూన్నట్లుగా ఉంది. ఆ నేపథ్యంలో కాఫీ తాగుతూ తాజా వార్తలు పంచుకుంటున్నారు. ఇంట్లోంచి పింకీ వచ్చింది. చక్కగా ముస్తాబై ఉందామె. కూతుర్ని చూసి తనే స్వయంగా పాట్‌లోంచి కాఫీని కప్పులోకి వంచి ఇచ్చారాయన. ఆ కప్పు చేతిలోకి తీసుకుంటూ "అర్జున్ ఇంటికి వెళ్లొస్తాను డాడీ, క్వార్టర్ నంబరేంటీ?" అడిగింది.

"నలభై ఎనిమిది" చెప్పారాయన.

"మంచి ట్రిప్ అరేంజ్ చేసినందుకు ప్రత్యేకంగా థ్యాంక్స్ చెప్పాలి. వెరీ నైస్ గయ్. ఇంటికి వెళ్తే వాళ్ల మ్మగార్ని కూడా కలిసినట్టు ఉంటుంది" అంది. కాఫీ తాగి కప్పు టీపాయ్ మీద పెట్టింది. "బై డాడ్ సీయూ" అని వెళ్తున్న కూతురి వైపు సాలోచనగా చూస్తూండిపోయారు.

ఉన్నట్టుండి సముద్రంలో ఎక్కడో అలజడి పుట్టినట్లుగా పెద్దకెరటం వేగంగా వచ్చి ఒడ్డు తాకింది.

"ఎండ చిటచిట లాడిస్తూంది. లోపలికి వెళ్దామా" భార్య మాటలతో లేచారాయన ఫోన్ చేతిలోకి తీసుకుంటూ.

☆ ☆ ☆

మృదుల హాస్పిటల్‌కు వెళ్లడానికి సిద్ధమైంది. అద్దంలో తన ప్రతిబింబాన్ని మరోసారి చూసుకుంది. ముంగురులు సర్దుకుంది. మళ్లీ ముఖానికి లైట్‌గా టచప్ చేసుకుంది. లిప్ గ్లాస్ పర్సులో వేసుకుంది. కప్‌బోర్డు తెరిచి న్యూ ఇయర్ పార్టీ కోసం అర్జున్‌కు కొన్న బ్లూ కలర్ షర్ట్‌ని తీసింది. హ్యాంగర్ నుంచి వేరు చేసి కవర్‌లో వేసుకుంది. దార్లో అర్జున్ ఇంటిదగ్గర ఆగి

## దీపిక సంబరం

దీపికా పదుకొనె ఇప్పుడు ఆనందంలో ఉక్కిరిబిక్కిరవుతోందిట. ఎందుకంటారా? హాలీవుడ్‌లో ప్రఖ్యాత దర్శకుడు రాబ్ కొహెన్ ఆమె అందాన్ని పొగడ్డమే ఇందుకు కారణం. 'దీపిక నిజంగా అద్భుతమైన అందగత్తె. ఓ రకంగా చెప్పాలంటే హాలీవుడ్ బ్యూటీ ఏంజిలీనా జూలీ కూడా దీపికకు సాటి రాదనిపిస్తుంది. ఏమాత్రం అవకాశం వున్నా నేను తీయబోయే ఓ చిత్రంలో దీపికను తప్పకుండా నటింపచేయాలనుకుంటున్నాను' అంటూ రాబ్ వ్యాఖ్యానించేసరికి ఇక దీపిక సంబరంతో ఉబ్బితబ్బిబ్బవకేం చేస్తుంది?

ఇవ్వాలి. ఇది కొన్నప్పట్నించీ అర్జున్ బిజీగానే ఉన్నాడు. సైజు సరిపోయిందో లేదో ఓసారి చూడాలి అనుకుంటూ గది బయటకు వచ్చింది. బ్యాక్‌యార్డ్ నుంచి ఇంట్లోకి వస్తూన్న అరవింద్‌గారిని చూసి "గుడ్‌మార్నింగ్ అంకుల్" అని పలుకరించింది. "మార్నింగ్ తల్లీ. ఈరోజు త్వరగా బయల్దేరుతున్నావులా ఉందే...!" అడిగాడు.

"దార్లో చిన్న పనుంది... సాయంకాలం త్వరగా వస్తాను బై అంకుల్" అంటూ కదిలింది వడివడిగా.

☆ ☆ ☆

అర్జున్ ఇంటికి చేరుకుంది మృదుల. గుమ్మం దగ్గరే నిలబడిపోయిన పింకీ కనిపించింది. ఇక్కడికెందుకు వచ్చిందీ, అయినా ఇంట్లోకి వెళ్లకుండా ఇలా బయటే నిలబడిపోయిందెందుకు? అనుకుంటూన్న మృదుల చెవులకు ఏవో మాటలు విన్పిస్తున్నాయి. ఆ మాటల్లో తన పేరూ విన్పించింది. పింకీతో బాటు మృదుల కూడా వింటూండిపోయింది.

"అదేంట్రా! మృదులను పెళ్లి చేసుకుంటానన్నావు. ఇప్పుడు పింకీ నచ్చిందని చెబుతున్నావు. నాకేం అర్థం కావడం లేదు..." అంటూంది అర్జున్ అమ్మగారు.

"ఇందులో అర్థం కాని విషయం ఏముంది? పింకీ నన్ను బాగా ఇష్టపడుతూంది. చీఫ్ కూతురు. బాగా చదువుకున్న అమ్మాయి. బంగారు బొమ్మలాగా ఉంటుంది. ఏ రకంగా చూసినా మృదుల కంటే మోర్ క్వాలిఫైడ్ బ్రైడ్ కదా...!"

"ఛ... పెళ్లనేది వ్యాపారం కాదురా! నువ్విలా చేస్తే మృదుల మనసెంత గాయపడుతుందో తెలుసా? ఇప్పుడు పింకీ నచ్చిందంటున్నావు, ఇంతకంటే గొప్ప లక్షణాలున్న అమ్మాయి తారసపడితే మళ్లీ మాట మారుస్తావా?"

"తారసపడినప్పుడు ఆలోచిస్తాను" నిర్లక్ష్యంగా అన్నాడు అర్జున్.

ఆవిడతో పాటు పరోక్షంగా అతని మాటలు విన్న వీళ్లూ షాక్‌కు గురయ్యారు. అర్జున్ నిజస్వరూపం ఇదా...? నమ్మశక్యం కానట్లుగా ఒక్క క్షణం శిలాప్రతిమల్లా నిలబడిపోయారు. మృదుల చేతిలోంచి అర్జున్ కోసం తెచ్చిన షర్ట్ కవరు జారి పడిపోయింది. అతను మాత్రం తాపీగా టిఫిన్ చేస్తున్నాడు.

ముందుగా తేరుకున్న పింకీ వెనక్కు మరలింది. ఎదురుగా నిల్చున్న మృదుల చేయి పట్టుకుంది ఓదార్పుగా. మృదుల కళ్లల్లో సముద్రాలు పొంగుతున్నాయి. "ఇలాంటి చీటర్ కోసం కన్నీళ్లవసరం, పద వెళ్దాం."

అచేతనావస్థలో ఉన్న మృదులను అక్కడ్నించీ తీసుకెళ్తూన్న పింకీ కళ్లలో అర్జున్ పట్ల ఆగ్రహం కట్టలు తెంచుకుంటూంది.

☆ ☆ ☆

ఆ రాత్రి పింకీ వెళ్లిపోయింది. మర్నాడుదయం తన గది కిటికీలోంచి బయటకు చూస్తూ దీర్ఘాలోచనలో మునిగి ఉంది మృదుల. ఎదురుగా కన్పిస్తూన్న సముద్రం అలజడిగా ఉన్నట్లు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి కెరటాలు. నిన్న జరిగిన సంఘటన తాలూకు ప్రభావం ఆమె ముఖంలో ప్రస్ఫుటంగా గోచరిస్తూంది. అర్జున్ మాటలు ఇప్పటికీ ఆమె చెవుల్లో గింగురుమంటూనే ఉన్నాయి... అవి మనసుకు తూటాల్లా తాకుతూనే ఉన్నాయి. ఆ రాత్రి జరగబోయే న్యూ ఇయర్ పార్టీ కోసం ఎన్ని కలలు కన్నది తను. ఈరోజు కోసం ఎంతగా ఎదురుచూసింది. ఆఫీసర్స్ మెస్‌వాళ్లు నేవీ స్టాఫ్ కోసం ఏర్పాటుచేసిన ఆ విందులో తను, అర్జున్ పెళ్లి చేసుకోవాలనుకున్న శుభవార్త అందరితో పంచుకోవాలని అనుకుంటే ఇలా...! అనుకుంటూన్న ఆమె కళ్లు సంద్రాలైనాయి. అర్జున్ మనసింత కుటిలమైందని తాను కల్లో కూడా ఊహించలేకపోయింది. జరిగిన అవమానాన్ని దిగమింగి రాత్రి జరిగే ఆ పార్టీకి ఎలా వెళ్లగలదు. అసలు తానిక కరంజాలో ఉండగలదా...? అనుక్షణం ఇలా నరకయాతన అనుభవిస్తూ ఎందుకుండాలి తను? ఎక్కడికైనా దూరంగా వెళ్లిపోతే... అవును వెళ్లిపోవాలి... ఓ నిర్ణయానికొచ్చినట్లుగా బీరువా వైపు నడిచింది. సూట్‌కేస్‌లో గబగబా తన దుస్తులన్నీ సర్దింది... హేంగర్‌కి వేలాడుతున్న క్రీమ్ కలర్ డ్రెస్ ఆమె కళ్లకి త్రాచుపాములా కనిపించింది. దాన్నలాగే వదిలేసింది. ఈ చేదు జ్ఞాపకాన్నిక్కడే మర్చిపోవాలి అనుకుంది. చెప్పులు వేసుకుంది. హ్యాండ్‌బ్యాగ్ భుజానికి తగిలించుకొని ఓసారి హాల్లోకి తొంగి చూసింది. ఎవరూ లేరక్కడ. హమ్మయ్య ఎవరూ లేరు త్వరగా వెళ్లిపోవాలి. తాను చెప్పి వెళ్తే అంకుల్ వాళ్లు వెళ్లనివ్వరు. కానీ ఆ నికృష్టుడైన అర్జున్ని చూస్తూ తానిక ఇక్కడ ఉండలేదు. వెళ్లాక తన క్షేమాన్ని తెలుపుతూ అంకుల్‌కి ఫోన్ చేస్తే సరిపోతుంది అనుకుంది. సూట్‌కేస్ చేతిలోకి తీసుకొని గబగబా వెళ్లిపోయింది పొంగుకు వస్తూన్న దుఃఖాన్ని దిగమింగుతూ.

☆ ☆ ☆

బయల్దేరడానికి సిద్ధంగా ఉన్న లాంచీలోకి ఎక్కింది మృదుల. ఓసారి వెనక్కి తిరిగి కరంజాదీవి వంక చూసింది. నీళ్లు నిండిన కళ్లకి మసగ్గా కనిపిస్తుంది. కొనగంట్లోంచి బిందువులు రాబోతోంటే ఎవరైనా గమనిస్తారేమోనని చటుక్కున కళ్లు వాల్చేసి గబగబా డెక్ పైకి చేరింది. దుఃఖపూరితమైన ఆమె మనసులాగే ఏ నిమిషంలోనైనా వర్షం కురిసేలా ఆకాశం కూడా మేఘావృతమై ఉంది. తలెత్తి పైకి చూసింది. మేఘాలను పలుకరించబోయిన మనసు దుఃఖంతో మాట పెగల్చలేకపోయింది. ఆమె మనస్థితిని అర్థం చేసుకున్నట్లుగా ఒక్కో చినుకూ రాలుస్తున్నాయి మేఘాలు. చినుకుల శబ్దంతోపాటు చిరపరిచితమైన కంఠంతో "మృదులా" అన్న పిలుపు వినిపించింది. చివ్వున చూసింది. ఎదురుగా అర్జున్ నిల్చొని ఉన్నాడు. తను వాళ్లింటి దగ్గర జారవిడిచిన బ్లూ రంగు చొక్కా తొడుక్కుని ఉన్నాడు. "ఐయామ్ సారీ మృదులా" అంటూ దగ్గరగా వస్తున్నాడు.

ఆమె కోపంగా మొహం తిప్పేసుకుంది అడుగులు వెనక్కి వేస్తూ.

"ప్లీజ్ నేను చెప్పేది విను" వేడుకోలుగా అంటున్నాడు.

"విన్నది చాలు వెళ్లిపో... నన్నిలా ఒంటరిగా వదిలేయి, అది చాలు నాకు" అన్నది రెండు చేతులూ జోడిస్తూ.

మృదుల మొండితనానికి అతని మొహంలో ఆగ్రహం పొడసూపింది. "చెప్పేది వినవా నువ్వు" అన్నాడు కోపంగా.

"ఊహు... నువ్వీ క్షణంలో ఇక్కడ్నించి వెళ్లకపోతే నేను నీళ్లలోకి దూకేస్తాను" అంటూ రైలింగ్ వైపు పరుగెత్తబోయింది. ఇంతలో వెనక నుంచి వచ్చిన అరవింద్‌గారు అరుస్తున్నారు.

"మృదులా ఆగు, జరిగిందాంట్లో అర్జున్ తప్పేమీ లేదు. ఆ రోజలా మాట్లాడమని చెప్పింది నేనే..." అంటూన్న ఆయన వైపు అయోమయంగా చూస్తూ ఆగిపోయింది. ఆయన చెప్పుకుపోతున్నాడు.

"దేశాన్ని రక్షించే బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాను. శత్రువుల వల్ల ప్రమాదం ఏ వైపు నుంచి ముంచుకు వస్తుందో అవలీలగా పసిగట్టగల నేను, నీ ప్రేమ సామ్రాజ్యం కొల్లగొట్టడానికి వస్తూన్న శత్రునౌకను కనిపెట్టలేనా తల్లీ" ఆయన చెబుతుందేమిటో అర్థం కానట్లుగా చూసిందామె.

"నువ్వూ, అర్జున్ ప్రేమించుకుంటున్నారని నేనెప్పుడో గ్రహించాను. పింకీ కూడా అర్జున్ ఆకర్షణలో పడింది. అది చిగురించి మొగ్గ తొడగక మునుపే చిదిమెయ్యాల్సొచ్చింది. ఎందుకంటే పింకీ చాలా పట్టుదల గల మనిషి. తాననుకున్నది ఎలాగైనా సాధించాలనుకుంటుంది. అందుకే ఆమె అర్జున్ని ఏవగించుకునేలా వ్యూహం పన్నాల్సొచ్చింది. యుద్ధభూమిలో విజయం సాధించడానికి చేసే వ్యూహరచనలో ఎంతోమంది అమాయకులు బలవుతారు. అలాగే ఇక్కడా జరిగింది. పింకీ మనసు అర్జున్‌పై నుంచి మరల్చడానికి ఆడిన నాటకంలో అనుకోకుండా ఆ సమయానికి అక్కడికి వెళ్లిన నీ మనసు గాయపడింది. పరవాలేదు. పెద్ద ప్రమాదం తప్పింది. శత్రునౌక సమూలంగా నాశనమైంది. నీ జీవన నౌక పదిలంగా ఒడ్డుకు చేరుకుంటుంది. గాడ్ బ్లెస్ యూ..." అన్నారాయన విజయోత్సాహపు దరహాసంతో.

☆

